01ATP27_01ATP27.qxd 27-01-2023 PM 11:04 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 28 జనవరి 2023 పేజీలు : 04


# రేపటి నుండి శ్రీ కొండమీదరాయస్వామి బ్రహ్మోత్సవాలు





కొండపై వెలసిన దేవాలయం, కొండమీదరాయుడు మూలవిరాట్

**బుక్కరాయసముద్రం జనవరి 27 ప్రభాతవార్త**

శ్రీ వెంకటరమణస్వామి స్వయంగా వెలసిన స్థానం శ్రీ దేవరకొండ అగ్రభాగం. భక్తుల కోరికలను తీర్చు కల్పతరువుగా, అనాధరక్షకుడుగా, అర్తత్రాణవరాయణుగా వెలసిన స్వామియే ఈ కొండమీదరాయుడు, కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు ఆ తిరుమల శ్రీనివాసుడు, దేవరకొండ పై నెలకొన్న కోనేటిరాయుడు ఈ కొండమీదరాయుడు అనేక వందలసంవత్సరాల నుండి ఈ స్వామికి ఉత్సవములు, నిత్యపూజలు జరుగుచున్నట్లు స్థానిక ప్రజల వలన తెలుసూంది. బుక్కరాయసముద్రం మండల కేంద్రనికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో దేవరకొండ ఉంది. ఈ దేవరకొండ శిఖరభాగాన పుట్టశిలకే వెలసిన స్వామి కొండమీదరాయుడు శ్రీ లక్ష్మి సహిత వేంకటేశ్వరుడే కొండమీద నెలకొన్నాడు కాబట్టికొండమీదరాయుడుగా భక్త జనావళి చేత పూజింపబడుతున్నాడు. శ్రీవారికి యేటేట రథోత్సవం ఇతర ఉత్సవాలు దాదాపు తొమ్మిదిరోజులు జరుగుతాయి. ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమిరోజున రథోత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవాలుమాఘ శుద్ధ అష్టమి నుండి బహుళ విదియ వరకు ఒక్కొక్కరోజ ఒక్కొక్క వాహనం పై అధిరోహింపచేసి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తారు. పూర్వం ఈ దేవరకొండమీద గార్గేయ మహర్షి తపస్సు చేసినాడనీ ఆయన నిరంతర తప:ఫలముగా శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రత్యక్షమై ఆయన కోర్కెలను తీర్చినాడనీ ఈ కొండమీదనే స్థిరంగా నిలిచిపోయినాడని ప్రతీతి శిలారూపంలో ఉన్నస్వామి భక్తపరాధీనుడుగా మనకు నిరంతరం సాక్షాత్కరిస్తున్నట్లు కనిపిస్తుంది. స్వామివారు వేంచేసి ఉండే స్థలానికి వెనుకవైపున ఒక గుహ గుహవుంది ఈ గుహ ప్రవేశద్వారం చిన్నగా మొదట కన్పించినా రానురాను చాలా విశాలంగా ఉందని ఆ ప్రదదేశంఅంతా మిక్కిలి కాంతవంతంగా విరాజిల్లుతూందని చెబుతారు. శ్రీ వారికి మాఘ మాసాన తొమ్మిదిరోజులు జరిగే ఉత్సవాల్లో మొదటి రోజు ఉత్సవ విగ్రహాలను దేవరకొండ పైకి తీసుకువెళుతారు అక్కడే గార్గేయ గృహంలోని మూలవిరాట్టుతోపాటు శ్రీ వారికి పుణ్యాహవచనం, ధ్వజారోహణం, అంకురార్పణం, నవకలశ స్థాపనం చేసిన తరువాత సాయింకాలం స్వామివారిని బుక్కరాయసముద్రంగ్రామంలోకి తీసుకొస్తారు. జనవరి 29 మాఘశుద్ద అష్టమి శ్రీవారి ఉత్సవమూర్తులను కొండపైకి తీసుకపోవుట, 30 పుష్ప పల్లకిసేవ, 31 సింహావాహనం, ఫిబ్రవరి 1 శేషవాహనం, 2 హనుమద్వాహనం, 3 గరుడవాహనం, 4 శ్వేతగజవాహనం, 5 మాఘశుద్ద పైర్ణమిరోజున రథోత్సవం, 6అశ్వవాహనం, 7హంసవాహనం తో ఉత్సవాలు ముగుస్తాయి.

## నగరానికి ధీటుగా పంచాయితీలను

# అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాం

-సంక్షేమ పథకాల లబ్దితో ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తి.
- పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి.
- గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి





ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ది పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత, దివ్యాంగుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం రూరల్,జనవరి27ప్రభాతవార్త:**

పగరానికి ధీటుగా గ్రామ పంచాయితీలను అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుందని రాష్ట్రంలోని ప్రతి గడపకు పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ ఫలాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందివడంతో ప్రభుత్వం పట్ల రాష్ట్రంలోని ప్రజలందరు సంతృప్తి వ్యక్తం చేయడం జరుగుతుందని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, సీనియర్ నాయకుడు అనంత చంద్రారెడ్డి, సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, మండల, స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేపట్టి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నయా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్ని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి ప్రజలను, వృద్దులను అడగడంతో వారి నుంచి విశేష స్పందన రావడం జరిగింది. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణీకంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఎంతో ఆదరణ వస్తుందన్నారు. అనంత మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ విప్లవం కొనసాగుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం తమదన్నారు. వైఎస్సాఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తరువాత సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో అనంత నిమోజకవర్గంలో గతంలో ఎవరు చేయాని విధంగా పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అనంత నగరంలో పాటు పంచాయితీల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఇంత మంచి చేస్తున్న ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలుచేస్తోందన్నారు. ప్రజలకు ఏమి కావాల్లో ముందుగానే అంచనా వేస్తు జగనన్న వివిధ సంక్షేమ పథకాలు చేపట్టడడం జరుగుతుందన్నారు. కొంత మంది నాయకలు పాదయాత్రల పేరుతో మబ్బిపెట్టడానికి రావడం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉంటు ఎవరు వారి మాయలో పడోద్దన్నారు. 2024 ఎన్నికల్లోజగనన్నకు మరో అవకాశం ఇవ్వాలని ప్రజలను ఆయన కోరారు.



సంక్షేమ పథకాలు అందుతున్నాయని వృద్దురాలిని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

కార్యక్రమంలోసీనియర్ నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, లోక్‌నాథ్‌రెడ్డి, జడ్పటిసిచంద్రకుమార్, వైఎస్ఎంపిపిబాలాజీ, ఉపసర్పంచ్‌నరేంద్రరెడ్డి, ఎంపిటిసిలు మహబూబ్‌బీ, ఓంప్రకాష్‌రెడ్డి, నారాయణమ్మ, మహిళా నాయకు రాలు కృష్ణవేణీ, వైకాపానాయకులు ఎంఎస్ఎం సాధిక్, పురుషోత్తం, మాజీసర్పంచ్ కుళ్లాయప్ప, లక్ష్మినారాయణ, సంజీవులు, పద్మావతి, గొవింద్‌రెడ్డి, నాగరాజు, వెంకట రాముడు, అధికారులు ఏఓ వెంకట చలపతి, శ్రీవాసులురెడ్డి, అంజినేయులు, మనోజ, నల్లప్ప, పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి, స్థానికనాయకులు, సచివాలయ సిబ్బంది, వార్డుసభ్యులు, వలంటర్లీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం జగనన్నతో సాకారం

## - మంత్రి ఉషాశ్రీ చరణ్



ప్రజలకు ప్రభుత్వ పతకాలను వివరిస్తున్న మంత్రి

**శెట్టూరు, జనవరి 27 ప్రభాతవార్త**

శెట్టూరు మండలంలోని పెరుగుపాళ్యం, బుడ్డయ్యదొడ్డి, గంటయ్యదొడ్డి, పర్లచేడు, కాడప్పగారి తోట గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను చేపట్టి ప్రతి గడపకు తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ మన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఇంటికీ వెళ్లి వివరిస్తూ ప్రతి లబ్దిదారులకు పథకాల కరపత్రాలను అందజేసిన రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీచరణ్, పలు చోట్ల ప్రజలు సిమెంట్ రోడ్ల డ్రై నేజీల గురించి మంత్రితో చర్చించడం జరిగింది. దీనికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఈ పనులను పూర్తి చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేశారు. మొదటిసారి మంత్రి హోదాలో తమ గ్రామపంచాయితీకి విచ్చేసిన మంత్రివర్యులను, గ్రామ సర్పంచు మండల సచివాలయ కన్వీనర్ల అధ్యక్షుడు తీన్మార్ తిమ్మరాజు, గ్రామస్తులు నాయకులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, తీన్మార్ తిమ్మరాజు, లక్ష్మినారాయణ, గంగన్న, విరుపాక్షి గౌడ్, ప్రకాష్, సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసిలు, అనంపల్లి ప్రకాష్, గీతా మల్లేష్, కోఆప్షన్ నెంబర్ మనసుర్ అలీ, మాజీ మండల కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచు బొమ్మజీ రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌లు, పోస్ట్ రామకృష్ణ, దేవీలాల్, ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది వాలెంటీర్లు పోలీసుశాఖ, మండలంలోని ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి భారీ గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

## నారా లోకేష్ యువగళం

# పాదయాత్ర జయప్రదం కావాలని పెరుమాళ్ళ పూజలు

## - శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం ముందు 101 టెంకాయలను కొట్టిన పెరుమాళ్ళ



శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న పెరుమాళ్ళ



దేవాలయం ముందు టెంకాయలు కొడుతున్న పెరుమాళ్ళ

**పామిడి, జనవరి 27 ప్రభాతవార్త**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పేరుతో 400 రోజులు 4000 కిలోమీటర్లు చేపట్టనన్ను పాద యాత్ర జయప్రదం కావాలని ఆపార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి శుక్రవారం పట్టణంలోని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం నందు 101 టెంకాయలను కొట్టి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా పెరుమాళ్ళ జీవానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించి చంద్రబాబు నాయుడు, నారాలోకేష్ నాయకత్వంలో సుపరిపాలన రావా లని దేవాలయంలో పూజలు చేపట్టడటం జరిగిందన్నారు. రాష్ట్రంలోని యువత, ప్రజలు, రైతన్నలకు నారాలోకేష్ పాదయాత్ర దిక్సూచిలా మారనుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో వంటగ్యాస్, పెట్రోల్, డీజల్, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతుండగా అక్రమాలు, దాడులు, దౌర్జన్యాలు, ఆక్రమణలు అధికమై మధ్యం ఏరులై పారు తోందని తద్వార సామాన్య ప్రజలు జీవించే హక్కులను కోల్పోతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం జిల్లాకు ఒక పరిశ్రమను కూడా తెచ్చిన దాఖలాలు లేకపోగా ఉన్నటువంటి పరిశ్రమలు మూతపడుతున్నాయని ఆరోపించారు. కియా ప్యాక్టరీని జిల్లాకు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. కుప్పం నుండి యువగళం పేరుతో నారా లోకేష్ ప్రారంభించిన పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినప్పటికీ నారా లోకేష్ పాదయాత్రను జయప్రదం చేస్తామని తెలియజేశారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేస్తూ రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడుకు ప్రజలంతా అండగా నిలుస్తూ ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పెరుమాళ్ళ జీవానంద రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. టిడిపి నాయకులు మారుతీ వరప్రసాద్‌రెడ్డి, శ్రీరాములు, రామలింగారెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, రామాంజనేయులు, మున్నా, చాంద్‌బాషా, శివరామిరెడ్డి, సంజీవ, రాజశేఖర్, షేక్షావలి, రాముడు, ఓబులేసు, రాజేష్, నాగేష్, బాషా, రసూల్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



ఆర్జేడీ బి.ప్రతాప్‌రెడ్డి

- వంద శాతం ఉత్తీర్ణతకు ప్రణాళిక
- ఫిబ్రవరి 10న టెన్త్ మోడల్ ప్రాక్టీస్ పేపర్లు అందజేస్తాం
- హెచ్‌ఎం, టీచర్లు కూడా ప్రతి రోజు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- విద్యార్థినీలపై వేధింపులకు పాల్పడితే 24 గంటల్లో సస్పెండ్ చేస్తాం

*వార్తతో విద్యాశాఖ ఆర్జేడీ బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి*

**అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త**

రానున్న పదో తరగతి పరీక్షల్లో తన పరిధిలోని ఉమ్మడి అనంతపురం, కడప, కర్నూల్, చిత్తూరు జిల్లాల్లోని పదో తరగతి విద్యార్థులు అంతా వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని విద్యాశాఖ కడప ఆర్జేడీ బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఆయన శక్రవారం అనంతపురం వచ్చిన సందర్భంగా వార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు.... రానున్న పదో తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి పాస్ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా వారంలో ఆరు రోజులు పదో తరగతి విద్యార్థులకు టెస్ట్‌లు పెట్టి అదే రోజు టీచర్లతో పేపర్లు దిద్దించి ఎన్ని మార్కులు వచ్చాయో, ఒక వేళ మార్కులు తగ్గితే ఎందుకు తగ్గాయి, బాగా వచ్చింటే ఏ విధంగా బాగా వచ్చాయని అని హెచ్‌ఎం, టీచర్లు విద్యార్థులకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. అందులో భాగంగా పదో తరగతిలో డి-గ్రేడ్ (వెనుకబడిన) విద్యార్థులను గుర్తించి అలాంటి వారందరికి ఫిబ్రవరి 10న పదో తరగతి పరీక్షల మోడల్ ప్రాక్టీస్ పేపర్లు అందజేయనున్నా మన్నారు. ఆ పేపర్లతోనే పరీక్షలు ప్రారంభం అయ్యే వరకు ప్రాక్టీస్ చేయిస్తామన్నారు. అనంతపురం డిసిఈబి సెక్రెటరీ లోకేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో టెన్త్ మోడల్ ప్రాక్టీస్ పేపర్లు తయారు చేయడానికి ఒక్కొ ఉమ్మడి జిల్లా నుంచి 15 మంది చొప్పున సబ్జెక్టుల వారీగా ఉత్తమ టీచర్లను ఎంపిక చేస్తున్నామన్నారు. అందులో భాగంగా అన్ని జిల్లాలో హెచ్‌ఎం, ప్రిన్సిపాల్స్‌తో సమావేశాలు నిర్వహి స్తున్నామన్నారు. పాఠశాలల్లో విద్యార్థినీలపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే 24 గంటల్లోనే సస్పెండ్ చేస్తామని, బాధిత విద్యార్థినీ తల్లిదండ్రులు ఒప్పుకోక పోయినా కూడా బాధ్యులపై చర్యలు తీసుకుంటా మన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా హెచ్‌ఎంలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రతి నెల విద్యాశాఖకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, ఆ కార్యక్రమాలను యూట్యూబ్‌లో పెడుతున్నారని, అలాంటి కార్యక్రమాలను ప్రతి హెచ్‌ఎం, టీచర్ చూసి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. ప్రతి విద్యార్థి గ్లోబల్ స్టూడెంట్‌గా ఎదిగి ప్రపంచంతో పోటీ పడాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమని, అందులో భాగంగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబులను అందజేశామన్నారు. టీచర్లకు కూడా అందజేశామన్నారు. మనబడి నాడు-నేడు ద్వారా ఇప్పటికే 15 వేలు స్కూల్స్‌లో విద్యార్థులకు కావాల్సిన వసతులు కల్పించామని, త్వరలో మరో 20 వేలు స్కూల్స్‌లో కూడా వసతులు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

## మీ నాన్న కాదు..

# మీరేం అభివృద్ధి చేశారు

## - అహంతోనే అక్కినేనిపై వ్యాఖ్యలు - బాలయ్యపై ఎంఎల్‌సి ఇక్బాల్ ఫైర్



మీడియాతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఇక్బాల్

**హిందూపురం, జనవరి 27 ప్రభాతవార్త**

హిందూపురం నియోజకవర్గానికి మీ నాన్న చేసిందే చెబుతారు గానీ మీరేం అభివృద్ధి చేశారో చెప్పాలని స్థానిక వైసిపి ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్ ఇక్బాల్

మిగతా 3లో..

# ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కలెక్టర్ మనవడికి వైద్యచికిత్సలు

## - సాదాసీదా వ్యక్తిత్వంతో ఆదర్శంగా నిలుస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



కలెక్టర్ మనవడికి వైద్యపరీక్షలు చేస్తున్న ప్రభుత్వ వైద్యులు డా.నాగరాజు నాయక్

వివరాలు 3లో..

02ATP27_02ATP27.qxd 27-01-2023 PM 11:12 Page 1



## బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాతిదూళం పోటీలు


రాతిధూళం లాగుడు పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం


గెలుపొందిన వారికి నగదు బహుమతిని అందజేస్తున్న దృశ్యం

**కుందుర్పి, జనవరి 27 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని కుందుర్పి జడ్పి హెచ్ఎస్ స్కూల్లో రాతిదూళం లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం ఎనిమిది మంది పోటీదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామం తరుపున కుందుర్పి గ్రామ సర్పంచు రామ్మూర్తి, మహేశ్వరి, రూ.10వేల రూపాయలను విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి విరాళాలను అందించిన దాతలు కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన ఉన్నం మారుతి చౌదరి 5వేలు, కుందుర్పి గౌరి గార్మెంట్స్ గోపాల్ 2,500, కేశవప్ప గంగాధర్ 2,500, ఆర్ఎంపి డాక్టర్ రేవన్న 2వేలు, గోసప్ప గారి మరిస్వామి ఈ పోటీలోమొదటి బహుమతికి 2వేలు, రెండవ బహుమతికి 2వేలను విజేతలకు ఇవ్వడం జరిగింది. ఈ పోటీలో మొదట బహుమతి సాధించి కురుబ గోసప్ప గారి తిప్పేస్వామికి రూ.5వేలు అందుకోవడం జరిగింది. రెండవ బహుమతి దుబ్బప్పగారి ఆకులప్పకి 4,500 మూడవ బహుమతి కేశవప్ప రఘువీరకు 4వేలు, నాల్గవ బహుమతి దుబ్బప్పగారి మూర్తి, 3500, ఐదవ బహుమతి పుడుగోసుల హనుమంతరాయుడు 3వేలు గెలుపొందడం జరిగింది. ఈ విజేతలకు బహుమతులను కుందుర్పి గ్రామ సర్పంచు, గ్రామ పెద్దలు, దాతలు, వైసీపీ మండల కన్వీనర్ శ్రీ సత్యనారాయణశాస్త్రి చేతుల మ ఈదుగా ్రధానం చేయడం జరిగింది.

## సచివాలయం సిబ్బందికి మెమో జారీ

**వార్త ప్రభావం**

**హిందూపురం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త**

హిందూపురం మోడల్కాలనీ 11వవార్డు సచివాలయం సిబ్బంది పనివేళల్లో సచివాలయంలో లేకపోవడంపై గురువారం వార్త దినపత్రికలో సచివాలయం సిబ్బంది ఇష్టారాజ్యం - సమయపాలన పాటించని వైనం పేరుతో కథనం వెలువడింది. దీంతో వార్త కథనానికి స్పందించిన మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కోడెల వెంకటేశ్వరరావు వార్డు అడ్మిన్ సెక్రటరీ, వెల్ఫేర్ సెక్రటరీతో పాటు సిబ్బంది అందరికి మెమో జారీ చేసి 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

## నెలరోజుల్లో పనులు పూర్తి

**హిందూపురం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :** హిందూపురం పట్టణంలోని రైల్వేరోడ్డు విస్తరణ పనులు నెల రోజుల్లో పూర్తి చేస్తామని మున్సిపల్కమీషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. 85 లక్షల రూపాయలు 15వ ఆర్థిక సంఘం నిధులతో రోడ్డుకు ఇరువైపులా నిర్మిస్తున్న డ్రైనేజి పనులను శుక్రవారం ఆయన పరిశీలించి నాణ్యతతో పనులు చేపట్టాలని సూచించారు. రోడ్డు విస్తరణ పనులు ఇప్పటికే 85 శాతం పూర్తయ్యాయని మొత్తం 163 మంది భవన యజమానుల్లో 45 మంది మాత్రమే అంగీకారం తెలపాల్సి వుందని ఇప్పటికే 22 మందికి నష్టపరిహారం అందించామని కమీషనర్ తెలిపారు.


డ్రైనేజి పనులను పరిశీలిస్తున్న కమీషనర్

## ఇద్దరు వ్యక్తుల అరెస్టు.. 1800 లీటర్ల డీజిల్తోపాటు వాహనం స్వాధీనం


స్వాధీనం చేసుకున్న డీజిల్ వాహనం

**కనగానపల్లి, జనవరి 27 ప్రభాతవార్త :** కర్ణాటక డీజిల్ను అక్రమంగా ఆంధ్రకు తరలించి వాహనంలో డీజిల్ను అమ్ముతుండగా నర్సంపల్లి వద్ద శుక్రవారం సమాచారం అందుకున్న ఎస్ఐ జి.హనుమంతరెడ్డి, పోలీస్ సిబ్బందితో వెళ్లి నర్సంపల్లి వద్ద డీజిల్ వాహనాన్ని పట్టుకున్నారు. మండలంలోని బద్దలాపురం గ్రామానికి చెందిన గోనుగుంట్ల చిరంజీవి, రాప్తాడు మండలం గొల్లపల్లికి చెందిన ఊరపసల మారుతిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1800 లీటర్ల కర్ణాటక డీజిల్ను సీజ్ చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ హనుమంతురెడ్డి మాట్లాడుతూ.. మట్కా, పేకాట, కర్ణాటక మద్యం, కర్ణాటక డీజిల్ ఎవరైనా సరఫరా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే ఇలాంటి కార్యకలాపాలు తమ దృష్టికి తీసుకువస్తే చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పూర్ణానందస్వామి ఆలయంలో విశేష పూజలు

**- వైభవంగా విగ్రహ ప్రతిష్ట ద్వితీయ వార్షికోత్సవం**


శ్రీ పూర్ణానందస్వామివారికి భక్తులు తయారు చేయించిన వెండి కిరీటాన్ని అందిస్తున్న ఆలయ కమిటీ ఛైర్మెన్ గవ్వల సోమశేఖర్ తదితరులు

**ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రేణి వాకంలపల్లి రోడ్డులోగల శ్రీ భువనేశ్వరి అమ్మవారి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్నామ సంవత్సరం పుష్యమాస శుద్ధ దశమి శుక్రవారం శ్రీ పూర్ణానందస్వామి వారికి విశేష పూజలు జరిగాయి. స్వామివారి విగ్రహ ప్రతిష్ట జరిగి 3 సంవత్సరాలు పూర్తి అయిన సందరభంగా కర్నాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన శ్రీనివాస్, మంజుల దంపతులు, సిరిగుప్పకు చెందిన చాగి నరసింహయ్య, నరసమ్మ దంపతులు, స్నేహ, సింధు లక్ష రూపాయల వ్యయంతో తయారు చేయించి అప్పగించిన వెండి కిరీటాన్ని ఉదయం ఆలయ కమిటీ ఛైర్మెన్ గవ్వల సోమశేఖర్ అర్చకులకు అందించగా విగ్రహానికి అలంకరించారు. ఉదయం పంచామృతాభిషేకం, విశేష అలంకరణ మహా మంగళహారతి, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని వివిద ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపగా ఆలయ కమిటీ వారికి అన్నప్రసాదం అందించింది. 29న ఉదయం టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ భువనేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణంకు భూమిపూజ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్ గవ్వల సోమశేఖర్ కమిటీ సభ్యులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నం మారుతి చౌదరిని కలిసిన టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి తనయుడు


సమావేశంలో పాల్గొన్న దృశ్యం


ఉన్నం మారుతి చౌదరితో మాట్లాడుతున్న సాయిశ్రీనివాస్రెడ్డి

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :** పట్టణంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో యువ నాయకుడు డాక్టర్ ఉన్నంత మారుతి చౌదరిని మరార్యద పూర్వకంగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్రెడ్డి తనయుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్రెడ్డి, అనంతపురం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలలో పేర్లుచెక్ చేసుకోవడం, ప్రచారం కోసం ఎక్కడెక్కడ ఎవర్ని కలవాలో తెలియజేసి, పట్టణ పార్టీ అధ్యక్షుడు శర్మాస్ను భేటి చేయించి పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న పట్టభద్రులను కలవమని సూచించిన డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి సూచించారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న ప్రజా సంఘాలు


ఉత్తమ సేవకులను సన్మానిస్తున్న ప్రజా సంఘాల నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :** పట్టణంలో స్థానిక తహశీల్దారు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు ఇ.వెంకటేష్కి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణకి మండల తహశీల్దారు శంకరయ్య, డిప్యూటీ తహశీల్దారు నాగరాజు సమక్షంలో ప్రజా సంఘాలు వారికి పూలమాలలు వేసి దుశ్శాలువా వేసి సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దారు శంకరయ్య, జివిఎస్ఎస్ తిప్పానాయక్, దళిత జనజాగృతి ఆర్కె.రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్లు మాట్లాడుతూ.. విధులను సమర్ధవంతంగా నిర్వహించినవారికి మాత్రమే అరుదైన ఉత్తమ సేవా అవార్డులు లభిస్తాయని, వీరు ఇరువురు నాకు తెలిసి చాలా చక్కగా ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులను నిరన్వహించారని జాతీయ ఓటర్ల దినత్సవం సందర్భంగా జిల్లాలోనే ప్రప్రథమంగా ఎమ్మెల్సీ ఓటర్ జాబితా తయారు విషయంలో ప్రతిభ కనబర్చిన ఇ.వెంకటేష్ ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారుకి, గణతంత్ర దినోత్సవం సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్గా విధులు సమర్ధవంతంగా నిర్వహించినందుకు ఈ అవార్డును బహుకరించిన సందర్భంగా కళ్యాణదుర్గం తహశీల్దారు శంకరయ్య, డిప్యూటీ తహశీల్దారు నాగరాజులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## చింత ఫలసాయం వేలం


చింత ఫలసాయాన్ని వేలం వేస్తున్న దృశ్యం

**అగళి, జనవరి 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అగళి పంచాయితీ పరిధిలోగల సంతమార్కెట్, చెరువు కట్టపై ఉన్న చింత ఫలసాయాన్ని వేలం వేయగా వేలం పాట దారుడు హనుమంతరాయప్ప 62వేల రూపాయలకు దక్కించుకున్నట్లు కార్యదర్శి వేణు తెలిపారు. అదే విధంగా ఆర్జిహళ్లి పంచాయితీ పరిధిలోని చింత ఫలసాయాన్ని వేలం వేయగా హనుమంతరాయప్ప 71,500 రూపాయలకు దక్కించుకున్నట్లు కార్యదర్శి తెలిపారు. వేలం పాట కార్యక్రమంలో సర్పంచులు లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, రంగయ్యలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు సంఘీభావంగా టీడీపీ పాదయాత్ర

**-శ్రీ మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, 101 టెంకాయలు కొట్టిన నాయకులు**


శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంవద్ద 101 టెంకాయలు కొడుతున్న దృశ్యం

**ఉరవకొండ, జనవరి 27 ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్రకు సంఘీభా వంగా నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో టీడీపీ శ్రేణులు శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుండి పార్టీ జండాలతో పట్టణ ప్రధాన వీధుల గుండా శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయం వరకు పాదయాత్ర కొనసాగించారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్ర దిగ్విజయం కావాలని ఆకాంక్షిస్తూ 101 టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 400 రోజులపాటు 4వేల కిలోమీటర్ల మేర కొనసాగనున్న నారా లోకేష్ పాదయాత్ర చారిత్రా త్మక ఘట్టమన్నారు. నారా లోకేష్ పాదయాత్ర చేపడుతున్నట్లు ప్రకటించిన నాటి నుండి అధికార వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అందుకే అధికారాన్ని అడ్డుపెట్టుకొని యాత్రకు ఆంక్షలు, అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా యాత్ర దిగ్విజయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వి.సుంకరత్నమ్మ, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, రేగటి నాగరాజు, చాబాల ఎర్రిస్వామి, ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, నర్రా కేశన్న, పెద్దముష్టూరు బోసు, సుంకన్న, ఖలంధర్, యం.రామాంజినేయులు, ప్రతాప్, శంకర సుదర్శన్, ఆనంద్, రామకృష్ణ, వరప్రసాద్, క్రిష్ణ, రహంతుల్లా, సుధాకర్, నూర్, మని, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మబంధువులుగా అంత్యక్రియలు

**పుట్టపర్తిరూరల్, జనవరి 27, ప్రభాతవార్త**


ఆంజనేయులు మృతదేహాన్ని అంత్యక్రియలకు తీసుకెళుతున్న దృశ్యం

మున్సిపాలిటి పరిధిలోని బ్రాహ్మణపల్లిలో శుక్రవారం ఉదయం మృతి చెందిన వడ్డె ఆంజనేయులు(55) మృతదేహానికి ఖిద్మత్ ఎ ఖల్క్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఆత్మబంధువులుగా నిలిచి అంత్యక్రియలు నిర్వహించారు. అనారోగ్యంతో మృతి చెందిన ఆయనకు ఎవరూ లేకపోవడంతో స్థానికులు వారిని సంప్రదించగా వెంటనే స్పందించిన సొసైటీ సభ్యులు షామీర్, చాంద్, షక్షావలి, షాకీర్, అలీ, సమీవుల్లా తదితరులు అక్కడకు చేరుకొని అమృతవాటర్ మారుతికి చెందని వైకుంఠ రథంలో మృతదేహాన్ని కర్ణాటక నాగేపల్లి వద్ద ఉన్న దహనవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. తాము తమ సేవలును పూర్తీ ఉచితంగా అందిస్తున్నట్లు, అవసరమైన వారు ఏ సమయంలోనైనా ఫోన్ 9603651517 నెంబర్కు సంప్రదించవచ్చని తెలియజేశారు.

## ప్రమాదాల నివారణలో డ్రైవర్ల బాధ్యత కీలకం

**- జిల్లా రవాణా శాఖ అధికారి మధుసూధన్**


సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా ప్రజారవాణ అధికకారి మధుసూధన్

**పుట్టపర్తిటౌన్, జనవరి 27, ప్రభాతవార్త :** డ్రైవర్లు బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని, ఇందులో డ్రైవర్లదే కీలక పాత్ర అని జిల్లా ఆర్టిసి ప్రజా రవాణా శాఖ అధికారి టి.మధుసూధన్ పేర్కొన్నారు. శుక్రవారం రోడ్డు భద్రత రవాణ ఉత్సవాలు ప్రారంభ రోజున పుట్టపర్తి డిపో నందు గేట్మీటింగ్ నిర్వహించి డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల నుండి ఫిబ్రవరి 2 వరకు జిల్లా వ్యాప్తంగా ఆయా డిపోలలో భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం, 28 శిక్షణ తరగతులు, 29న వాహనాల మరమ్మత్తులు, 30న డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు, 31న ప్రమాదాలు చేసిన డ్రైవర్ల కుటుంబాలకు కౌన్సిలింగ్, వచ్చే నెల ఒకటిన సిబ్బందిచే రక్తదాన కార్యక్రమం, రెండవ తేదిన డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలుచేయని డ్రైవర్లను ఎంపిక చేసి ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ శిక్షణలో ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొంటారన్నారు. ప్రతి డిపోలను ఈ యేడాది రోజులు రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహజంచాలని డిపో మేనేజర్లను ఆదేశించామన్నారు.

## ప్రతి నెలా జాబ్మేళ నిర్వాహించేలా చర్యలు

**- కలెక్టర్ బసంత్కుమార్**


వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్కుమార్

**పుట్టపర్తిరూరల్, జనవరి 27, ప్రభాతవార్త :** శ్రీసత్యసాయిజిల్లాలో ప్రతి నెలా జాబ్ మేళా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ బసంత్కుమార్ వివరించారు. శుక్రవారం విజయవాడ ఆరోగ్య, మహిళా, శిశు సంక్షేమం, ప్రభుత్వ పథకాలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, స్కిల్ డెవలప్మెంట్, స్కిల్ హబ్స్, కళాశాలలు, పరిశ్రమలు, గ్రామ వార్డు సచివాలయాలు, స్పందన గ్రీవెన్స్లుగడపగడపకు మన ప్రభుత్వం తదితర పథకాలపై రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ డా.జవహార్రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో శ్రీ సత్యసాయి జిల్లా నుండి కలెక్టర్ బసంత్కుమార్, డిఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆరు స్కిల్ హబ్లు ఉండగా, అందులో ఒక కోఆర్డినేటర్ మాత్రమే ఉన్నారని, మిగిలిన 5 మందిని నియమించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ స్కిల్ హబ్లలో నిరుద్యోగ యువతకు శిక్షణపై అవగాహన కల్పిస్తామన్నారు. స్కిల్ కళాశాలల్లోఏఏ రకాలు కోర్సులు నిర్వహిస్తున్నారు తదితర వివరాలను ప్రదర్శిస్తామని, జిల్లాలోని కియా మోటార్స్, స్కిల్ డెవలప్మెంట్ శాఖల సమన్వయంతో 335 బ్యాచ్లలో 5,700 మంది నిరుద్యోగ యువతకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వైద్య, విద్య, కళాశాలల ఎడ్యుకేషన్, ఐసిడిఎస్, వెల్ఫేర్ శాఖలు తమ శాఖల పరిధిలోని డేటాను పూర్తీ స్థాయిలో సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే టప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ఐసిడిఎస్ పరిధిలో ఏనీమియా, స్టంటెండ్ గ్రోత్లో పురోగతి చూపించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో సిపిఓ విజయ్కుమార్, ఎపిఎస్ఎస్డిసి డిఎస్డిఓ అబ్దుల్ ఖయ్యూమ్, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఓ తిప్పేంద్రనాయక్, డిఆర్డిఎ పిడి నరసయ్య, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఎల్డిఓ శివారెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాగలమడక డ్యాంలో పడి యువకుడు మృతి


మృతి చెందిన యువకుడు నారాయణ

**పావగడ, జనవరి 27 ప్రభాతవార్త :** పావగడ తాలూకాలోని తిరుమణి పోలీస్స్టేషన్ పరిధిలో నాగలమడక డ్యాంలో శుక్రవారం నారాయణ (32) అనే యువకుడు నీటిలో మునిగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని మృతదేహాన్ని పోస్టుమార్టంకు ఆసుపత్రికి తరలించి మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు.

## నేడు జిల్లాకు వన్మెన్ కమీషన్ రాక

**శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), జనవరి 27, ప్రభాతవార్త**

బెంటా ఒరియా, బోయ, వాల్మీకులకు చెందిన ప్రజలు నాయకులు, సంఘాలు, ప్రజా ప్రతినిధులు తదితరుల నుండి పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఒన్మెన్ కమీషన్చేత వినతిపత్రాలు స్వీకరించబడునని, జిల్లా కలెక్టర్ బసంత్కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 28వ తేది శనివారం బెంటా, ఒరియా, బోయ మరియు వాల్మీకుల సమస్యల అధ్యాయనం, మరియు వినతిపత్రాలను స్వీకరించేందుకు ఐశ్యామ్యుల్ ఆనంద్కుమార్, రిటైర్డ్ ఐఎస్ నేతృత్వంలోని వన్మెన్ కమీషన్ శ్రీసత్యసాయి జిల్లాలోని పెనుకొండకు రానున్నారని ఆయన తెలిపారు. సాయంత్రం 04:00 గంటల నుండి 06:00 గంటల వరకు ఈ కమీషన్ వినతిపత్రాలను స్వీకరిస్తుందన్నారు. కావున సంబంధిత ప్రజలు నాయకులు, సంఘాలు, ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని తమ సమస్యలపై వన్మెన్ కమీషన్కు వినతిపత్రాలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## నేడు శ్రీవారి రథ సప్తమి

**- సూర్యప్రభా వాహనంపై ఊరేగనున్న నారసింహుడు**

**కదిరి టౌన్, జనవరి 27 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ది గాంచిన శ్రీమత్ఖాద్రి నరసింహస్వామి రథ సప్తమి వేడుకలు శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, పాలక మండలి ఛైర్మన్ జరిపిటి గోపాలకృష్ణలు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 6గంటల నుంచి శ్రీదేవి భూదేవి సమేతుడై వసంతవల్లభుడు సూర్యప్రభ వాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగుతారన్నారు. ఉదయం 6 గంటలకే సూర్యప్రభ వాహనంపై శ్రీవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. కావున నరసింహస్వామి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## కొలిచిన వారికి కొంగు బంగారం శ్రీ పర్వతేశ్వరుడు

**- 29న తెల్లవారుజామున 2 గంటలకు స్వామివారి రథోత్సవం**

**- భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ**


శ్రీ పర్వతేశ్వరస్వామి మూలవిరాట్

**ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త :** కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలిస్తున్న మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ పర్వతేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శ్రీ శుభకృత్ నామ సంవత్సరం మాఘ శుద్ధ సప్తమి ఈనెల 28వ తేది శనివారం (నేటి) నుండి ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తీ చేసింది. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం సౌకర్యాలు కల్పించారు. 8న రధసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. సాయంత్రం 7 గంటలకు రుద్రాభిషేకం, మేళతాళాలతో శ్రీ పర్వతేశ్వరస్వామి పల్లకీసేవ కార్య క్రమాలు వ్యాసాపురం, నెరమెట్ల, రాయంపల్లి గ్రామాల్లో ఉదయం నుండి రాత్రి వరకు కొనసాగనున్నాయి. రాయంపల్లిలో సాయంత్రం 5.30 గంటల నుండి 8.30 గంటల వరకు మేళతాళాలతో ఉత్సవాన్ని రధాన్ని నిలిపి రథోత్సవ పూజా కార్యక్రమం, కోలాటం నిర్వహించనున్నారు. అర్ధరాత్రి 2 గంటల (తెల్లవారితే ఆదివారం) నుండి మేళతాళ డప్పులు, నందికోల ఆటలతో ఉద్వోగభరిత ఖడ్గముల ఉచ్చారణలతో రథోత్సవం నిర్వహించనున్నారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం సకల దోషాల నివారణ కోసం భక్తులు ఆలయ ప్రాంగణంలో రాత్రి కొబ్బరి కాల్చే కార్యక్రమం కొనసాగనుంది.

**శ్రీ పర్వతేశ్వరస్వామి వారి చరిత్ర :** శ్రీ పర్వతేశ్వరస్వామివారి స్వగ్రామం సీర్పి కాగా ఆయన వందల సంవత్సరాల క్రితం గ్రామం నుండి బయలుదేరి కొంతమంది శిష్యులతో కలిసి ఉరవకొండ మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామంలోని రెడ్డి ఇంటికి వచ్చారని చెబుతారు. అక్కడ భక్తుల పూజలందుకున్న స్వామివారు కాగడాలతో రాత్రి బయలుదేరి వచ్చుచుండగా కాగడాల నూనె అయిపోయి చీకటిలో ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడగా స్వామివారు గంగాజలం తీసుకురమ్మని ఆజ్ఞాపించారు. దీంతో భక్తులు దారిలోని బావి నుండి జలాన్ని తీసుకురాగా ఆ జలాన్ని కాగడాలకు నింపి వెలిగించమని సూచించగా అవి వెలుగగా భక్తులు ఆశ్చర్యచకితులై స్వామి వారి మహిమలను కనులారా తిలకించి మంత్రముగ్ధులైనట్లు కదజనం. వ్యాసాపురం గ్రామం నుండి స్వామివారు బయలుదేరిన విషయాన్ని తెలుసుకొని రాయంపల్లి గ్రామస్థులు ఎదురుచూస్తూ స్వామివారిని దర్శించుకొని పల్లకీ దింపి పూజలు నిర్వహించినట్లు చెబుతారు. అనంతరం స్వామివారు మేళతాళాలు, నందికోలు నడుమ తూర్పు దిశగా పోవుచుండగా స్వామివారు తన స్థలాన్ని స్థిరపరుచుకొని నన్ను ఇక్కడ దింపమని ఆజ్ఞాపించి తాను ఇక్కడే వుండిపోతానని తనకు ఆలయాన్ని నిర్మించమని ఆదేశించినట్లు కథనం. స్వామివారు బెత్తముతో స్థలాన్ని చూపిన ప్రదేశంలో భక్తులు ఆలయాన్ని నిర్మించగా శ్రీ పర్వతేశ్వరస్వామివారు మాగ శుద్ధ రదజసప్తమి రోజు తెల్లవారుజామున 4 గంటల సమయం బ్రహ్మముహూర్తంలో జీవసమాధి అయ్యారని చెబుతారు. నాటి నుండి స్వామివారు భక్తులకు ఆరాధ్యదైవంగా రాయంపల్లి, నెరమెట్ల, వ్యాసాపురం గ్రామాలకు ఇంటి దేవుడిగా కొలువబడుతున్నారు. ఆ మూడు గ్రామాల్లో నూటికి 70 మంది ప్రజల్లో స్వామివారి పేరున్నవారే వున్నారంటే ప్రజలు స్వామిపట్ల ఎంత భక్తిశ్రద్ధలు కలిగివున్నారో స్పష్టమౌతోంది. కాగా వందల సంవత్సరాలుగా స్వామివారికి రథసప్తమి పర్వదినం రోజు ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## శ్రీ దుర్గాభవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

**-మాఘమాస తొలి శుక్రవారం కావడంతో కిటకిటలాడిన ఆలయం**



**ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ దుర్గా భవాని అమ్మవారి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్నామ సంవత్సరం మాఘమాస తొలి శుక్రవారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాభిషేకం, అలంకరణ, అర్చనలు కొనసాగగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకోగా వారికి తీర్థ ప్రసాదాలు అందించారు.

## ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న కానిస్టేబుళ్లకు సన్మానాలు

**-సేవలను కొనియాడిన జైకిసాన్ ఫౌండేషన్, వైసీపీ నాయకులు**




ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న కానిస్టేముళ్లను సన్మానించిన జైకిసాన్ ఫౌండేషన్, కానిస్టేబుళ్లను సన్మానించిన వైసీపీ నాయకులు

**ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త :** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందుకున్న స్పెషల్ బ్రాంచి హెడ్ కానిస్టేబుల్ చంద్రమోహన్, రూరల్ సర్కిల్ కార్యాలయం (పాల్తూరు పీఎస్) కానిస్టేబుల్ ఓబులేసు, యుపీఎస్ కానిస్టేబుల్ కులశేఖర్రెడ్డిలను శుక్రవారం పలువురు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని స్థానిక రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయంవద్ద జరిగిన కార్యక్రమానికి రూరల్, యుపీఎస్ సీఐలు బి.శేఖర్, వి.హరినాధ్లు ముఖ్య అతిధులుగా హాజరుకాగా జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్.ఎ.అల్తాఫ్, కరిబసవస్వామి ప్రభుత్వ జూనియర్ కళాశాల సిరికల్చర్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ కె.వి.ప్రసాద్రెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఖాధర్, ఆయుర్ అధ్యక్షులు సుధాకర్రెడ్డి, జైకిసాన్ సభ్యులు వీరాంజినేయులు, రమేష్ బృందం వారిని సన్మానించి జ్ఞాపికలు అందించింది. అనంతరం వైసీపీ నాయకులు విడపనకల్లు మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, ఉరవకొండ మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వైసీపీ విడపనకల్లు మండల కన్వీనర్ బసన్న తదితరులు శాలువాకప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా హెడ్, కానిస్టేబుళ్ల పనితీరును వారు కొనియాడారు.

## 28న జిల్లాకు వన్మ్యాన్ కమిషన్ రాక

**అనంతపురం, జనవరి 27 ప్రభాతవార్త బ్యూరో**

ఈ నెల 28వ తేది శనివారం బెంట ఒరియా, బోయ, వాల్మీకులకు సమస్యల అధ్యయనం, వినతిపత్రాలను స్వీకరించేందుకు ఐ.శామ్యూల్ ఆనంద్కుమార్, రిటైర్డ్ ఐఎఎస్ నేతృత్వంలోని వన్మ్యాన్ కమిషన్ అనంతపురంకు రానున్నారని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిషన్ శనివారం స్థానిక కలెక్టరేట్లోని రెవిన్యూ భవన్లో సమావేశాన్ని నిర్వహించి ఉదయం 10 గటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు బెంట ఒరియా, బోయ, వాల్మీకులకు చెందిన ప్రజలు, నాయకులు, సంఘాలు, ప్రజాప్రతినిధులు తదితరుల నుంచి వినతిపత్రాలను స్వీకరిస్తున్నారు. కావు, సంబంధిత ప్రజలు, నాయకులు, సంఘాలు, ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని తమ సమస్యలపై పాల్గొని తమ సమస్యలపై వన్మ్యాన్ కమిషన్కు వినతిపత్రాలను సమరించ వచ్చునని జిల్లా కలెక్టర్పై ప్రకటనలో పేర్కొన్నారు.

03ATP27_03ATP27.qxd 27-01-2023 PM 10:55 Page 1



## కేజీబీవీ, మోడల్‌స్కూల్‌ని తనిఖీ చేసిన ఆర్జేడీ

అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త



కేజీబీవీ విద్యార్థిని అభినందిస్తున్న ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి, డీఈవో క్రిష్ణయ్య

విద్యాశాఖ కడప ఆర్జేడీ బి.ప్రతాప్‌రెడ్డి శుక్రవారం నగర శివారులోని రాప్తాడు మోడల్ స్కూల్, కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీలో రికార్డులను పరిశీలిం చారు. అలాగే విద్యార్థినీలతో మాట్లాడారు. బాగా చదువుతున్న విద్యార్థినీలకు పెన్నులు అందజేసి



మోడల్‌స్కూల్ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఆర్జేడీ, డీఈవో

అభినందించారు. నేష నల్ గర్ల్ చైల్డ్ డేలో నిర్వహించిన పోటీల్లో మూడవ బహుమతి అందుకున్న విద్యార్థినీని కూడా అభినందించారు. అలాగే అనంతపురం డిప్యూటీ డీఈవో పద్మప్రియతో కేజీబీవీని తనిఖీ చేయించారు. అనంతరం కేజీబీవీ అంతా బాగుందని ఎస్‌వో ముత్యాలమ్మని అభినందించారు. అలాగే ప్రధాన మంత్రి నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని వీక్షించారు. ఆర్జేడీతో పాటు డీఈవో క్రిష్ణయ్య ఉన్నారు. అదే విధంగా మోడల్‌స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే కలిసి ఆర్జేడీ, డీఈవో, అనంతపురం డిప్యూటీ డీఈవో విద్యార్థులతో భోజనం తిన్నారు. బాగుందని ప్రిన్సిపాల్‌ని ఆర్జేడీ అభినందించారు. అలాగే ఓ విద్యార్థి పుట్టినరోజు సందర్భంగా పెన్ను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఏమి కావాలనుకున్నావని అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ప్రధాన మంత్రి నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎంఈవో మల్లికార్జున,అనంతపురం ఎంఈవో వెంకటస్వామి, డిసిఈబి సెక్రెటరీ లోకేశ్వరరెడ్డి, ఏఎంవో హరిక్రిష్ణ, డీఈవో ఆఫీస్ ఏఎస్‌వో ఓబుళరెడ్డి, ఏపివో నాగరాజు, అసిస్టెంట్ సెక్టోరియల్స్ రవి, తిప్పేస్వామి పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటం పెట్టకపోవడాన్ని ఖండిస్తున్నాం

- ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు

గార్లదిన్నె, జనవరి 27 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ సంఘా నేతలు

గార్లదిన్నె మండల కేంద్రంలో ఎంపిడిఓ ఆఫీసు, తహశీల్దారు ఆఫీసులలో జనవరి 26న జరిగిన 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం పెట్టలేదు. ఈ విషయాన్ని ఖండిస్తూ మండలకేంద్రంలోని దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆఫీసులను ముట్టడించి, ప్రభుత్వ అధికారుతో చర్చించడం జరిగింది. అధికారులతో దళిత నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ చిత్రపటం పెట్టకపోవడం ముమ్మాటికీ కుల వివక్షతగా భావిస్తున్నామన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, రాజ్యాంగ రూపకల్పనలో అత్యంత కీలక పాత్ర వహించిన అంబేద్కర్ చిత్రపటం పెట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యంగా మేము భావిస్తున్నామన్నారు. దీనికి అధికారులు స్పందిస్తూ చిన్న పొరపాటు అయింది. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా మేము చూసుకుంటామని దళిత సంఘాల నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండారు కుళ్లాయప్ప, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి, ఎం.కదిరప , ఎమ్మార్పిఎస్ నాయకులు, వనమాల నాగరాజు కాంగ్రెస్, ఎర్రగుంట్ల ఓబులేసు, ఎస్సీ జన సంఘం, బిఎస్పీ హుస్సేన్, ముకుందాపురం నాగరాజు, డప్పు కళాకారుల సంఘం, హెచ్.రామాంజినేయులు, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి, గార్లదిన్నె రామాంజి, దైవత్వం, నాగులు, రామకృష్ణ దళిత నాయకులు పాల్గొన్నారు.

## నారాలోకేష్ పాదయాత్ర జయప్రదం కావాలి

- ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ వార్డు సభ్యులు వాల్మీకి గోపాల్ ఘననివాళి



ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలతో నివాళులు అర్పిస్తున్న వాల్మీకి గోపాల్

పామిడి, జనవరి 27 ప్రభాతవార్త

మహోన్నతుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశీస్సులతో కుప్పం నుండి నారాలోకేష్ ప్రారంభించిన పాదయాత్ర జయప్రదం కావాలని ఎన్టీఆర్ వీరాభిమాని, మాజీ వార్డు సభ్యులు వాల్మీకి గోపాల్ ఆకాంక్షించారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి శుక్రవారం మాజీ వార్డు సభ్యులు వాల్మీకి గోపాల్ గజమాలతో నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ టిడిపిని స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకూ పార్టీ నిర్మాణానికి కృషి చేస్తున్న వాల్మీకి గోపాల్ ఎన్టీఆర్‌పై తనకున్న అభిమానాన్ని చాటిచెబుతూ ప్రతిఏటా జనవరి 1న, జయంతి రోజున విగ్రహానికి విధ్యుత్ దీపాలంకరణ చేయిస్తూ అందరికంటే ముందుగా విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పిస్తూ టిడిపిని గెలిపించండి అభివృద్ధికి పాటుపడండి అంటూ ప్రతిఒక్కరిని అభ్యర్థిస్తుంటాడు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేస్తూ ప్రజాసంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబునాయుడుకు ప్రజలంతా అండగా నిలుస్తూ ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని మాజీ వార్డు సభ్యులు వాల్మీకి గోపాల్ ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కుమార్, శ్రీనివాసులు, సుంకప్ప, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం కావాలి



కొబ్బరికాయలు కొడుతున్న టిడిపి నాయకులు

బుక్కరాయసముద్రం జనవరి 27 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని శింగనమల నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి బండారు శ్రావణీ శ్రీ నాయకత్వంలో బుక్కరాయసముద్రం మండల పరిధిలోని ముసలమ్మకట్టవద్ద వెలసిన శ్రీ కాశీ విశాలాక్షి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పాదయాత్ర విజయవంతం కావాలని 400 టెంకాయలను కొట్టి ముక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పసుపుల హనుమంతురెడ్డి, దండువారిపల్లి ఆది, జొన్నరామయ్య, రాము,మల్లికార్జునరెడ్డి, ఓబులపతి, రవీంద్ర,కదిరెప్ప, చితంబరి దొర, ఆదిశేషు,పెద్దప్ప,బంగిరాము, వరికూటి కుళ్ళాయప్ప, రమేష్, బాబా ఫక్రుద్దీన్, ఖాదర్‌వలి,రంగమ్మ, తోపాటు శింగనమల నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తు కోసమే లోకేష్ పాదయాత్ర

- రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో 108 కొబ్బరికాయలు కొట్టిన తెలుగుదేశం శ్రేణులు



కొబ్బరికాయలు కొడుతున్న టీడీపీ నేతలు

అనంతపురం అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త

యువత కోసం, విద్యార్థి లోకం కోసం, రాష్ట్రం కోసం భావితరాల భవిష్యత్తు కోసం యువ నేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని జిల్లా తెలుగు దేశం అధికార ప్రతినిధి సరిపూటి రమణ పేర్కొన్నారు. శుక్రవారం నారా లోకేష్ యువగళం పేరుతో కుప్పం నుంచి పాదయాత్ర చేపడుతున్న సందర్భంగా ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు, జీసస్ నగర్‌లోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ఆకుపూజ 108 టెంకాయలు కొట్టి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, బెస్త రాష్ట్ర సాధికార సభ్యులు మేకాషణ్ముఖ ఆధ్వర్యంలో దిగ్విజయంగా కొనసాగాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ మాట్లాడుతూ.. నారాలోకేష్ పాదయాత్ర పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పాదయాత్రను దిగ్విజయం చేయడానికి ప్రార్థనలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నారాయణస్వామి యాదవ్, రాష్ట్ర బిసి విభాగం నాయకులు పరమేష్ కాకర్ల ఆదినారాయణ, సరిపూటి శ్రీకాంత్, అంగడిరవి, డిష్ వేణు, గంగవరం బుజ్జి, పూల బాషా, నారాయణస్వామి, రజాక్, కుళ్లాయప్ప, నాగరాజునాయుడు సున్నం శ్రీనివాసులు, చెరుకుతోట పవన్, బెస్త శంకర్, ముబారక్, డిష్ రామాంజి, రసూల్ టైలర్ శీన, దినేష్ చౌదరి, నవీన్, మీసాల ఆది, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## గ్రామ సభలు, వాహనాల తనిఖీలు, హెల్మెట్ ధరింపుపై అవగాహన



వాహన దారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం క్రైం, జనవరి 27 ప్రభాతవార్త

రోడ్డు భద్రతా నియామాల అమలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మద్యం, గంజాయి, నిషేధిత గుట్కా వంటి అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. దీంతోపాటు గ్రామ సభలు నిర్వహించి హెల్మెట్ ధరింపు, సైబర్ నేరాలు, సిసి కెమెరాల ఏర్పాటు, దిశ యాప్, డయల్ 100 తదితర అంశాలపై అవగాహన చేశారు.

## జమున ఆత్మకు శాంతి చేకూరాలి



జమున ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త

ఆంధ్రనర్గీస్, అందాల నటి జమున మరణించినందున నగరంలోని పద్మశ్రీ ఘంటసాల సంగీత కళాభారతి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్‌బాబు, శ్రీరాములు ట్రెజరర్ ఆదినారాయణ, శేషాద్రి, కేశవ, సూర్యనారాయణరెడ్డి, సుధారాణి, శ్రీదేవి, హైదర్‌వలి, అస్లాంబాషా, శ్రీనివాసులు, మునిరత్నం, విజయరామయ్య, మొదలగు వారు కలిసి జమున 1953లో పుట్టిల్లు చిత్రంతో సినీ అరంగేట్రం చేసి ప్రముఖ నటిగా రాజకీయ నాయకురాలిగా జీవించారన్నారు. చిరంజీవులు, రాముడు-భీముడు, మూగమనసులు, గుండమ్మకథ, మూగనోము, బంధిపోటు దొంగలు వంటి గొప్ప చిత్రాలుగా మిగిలిపోయాయన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కలెక్టర్ మనవడికి వైద్యచికిత్సలు

- సాదాసీదా వ్యక్తిత్వంతో ఆదర్శంగా నిలుస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆయన జిల్లా మెజిస్ట్రేట్...ఐఎఎస్ హోదా... సాధారణంలో అలాంటి వారి కుటుంబంలో ఎవరైనా జబ్బు పడితే ఏ కార్పోరేట్ ఆసుపత్రికో తీసుకెళ్ళి వైద్యచికిత్సలు అందిస్తారు. అయితే శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తీరుమాత్రం అందుకు పూర్తీ విరుద్ధం. కార్పోరేట్ ఆసుపత్రులకు ప్రభుత్వ ఆసుపత్రులు ఏ మాత్రం తీసిపోవని ప్రజల్లో సంకేతాలు ఇచ్చే క్రమంలో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ స్వయంగా కుటుంబ సభ్యులతో కలసి వచ్చి తన మనువడు కిరిటీ విరాజ్ గత మూడురోజులుగా జ్వరంతో బాధపడుతుండడంతో స్థానిక ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తీసుకువచ్చి వైద్యసేవలు అందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిసిహెచ్ తిప్పేంద్రనాయక్, మెడికల్ ఆఫీసర్ నాగరాజు నాయక్‌లు చిన్నారిని పరీక్షించి జ్వరం రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అర్బన్ ల్యాబ్ టెక్నిషియన్ స్వప్న చిన్నారికి బ్లడ్ టెస్ట్ చేసి బ్లడ్ గ్రూప్‌ను ఎబిపాజిటివ్‌గా నిర్ధారించారు. అనంతరం చిన్నారికి వైరల్‌ఫీవర్ వచ్చినట్లు నిర్ధారించి జ్వరం తగ్గేందుకు పారసిటిమల్, అమాగ్జలిన్ సిరప్‌లు, సిపిఎం సిరప్, జలుబు తగ్గేందుకు అవిల్ మాత్రలను మాత్రలను అందించారు. మూడురోజుల్లోగా జ్వరం నుండి కోలుకునేందుకు అవకాశం ఉందని డిసిహెచ్ఎస్, మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలు వైద్యసేవలు పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భార్య అనిత, కుమారుడు అభినవ్, కోడలు లావణ్య, స్టాఫ్‌నర్స్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేద్దాం

అనంతపురం కల్చరల్, జనవరి 27 ప్రభాతవార్త

ఫిబ్రవరి 13,14, 15 తేదీల్లో సేవాగడ్‌లో నిర్వహజంచనున్న సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దామని గుంతకల్లు ఆర్డిఓ జే.రవీంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం సేవాగడ్‌లో సేవాలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణపై ఆర్డిఓ జె.రవీంద్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశం నలుమూలల నుంచి సంత్‌సేవాలాల్ జయంతి ఉత్సవాలకు తరలివచ్చే ప్రజల కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తామన్నారు. యాత్రికుల సౌలభ్యం కోసం ఎ ప్పటికప్పుడు ఆర్టిసి బస్సుల నిర్వహణ, సేవాగడ్‌లో మూడు రోజులపాటు మెడికల్ క్యాంపు, పోలీసుల గస్తీ ఏర్పాటు చేస్తామన్నారు. సేవాలాల్ ట్రస్టు సభ్యులు, అధికార యంత్రాంగం సమన్వయంతో ఉత్సాహాల నిర్వహణ చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అన్నాదొర, తహశీల్దారు మహబూబ్ బాషా, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ లింగమయ్య, గుంతకల్లు డిఎస్పీ సేవాలాల్ ట్రస్టు వైస్ ప్రెసిడెంట్ కేశవ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్రనాయక్, జనరల్ సెక్రెటరీ అశ్వర్థనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏక సభ్య కమిషన్‌ను ఖండిస్తున్నాం

- జనసేన పార్టీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ నేతలు

అనంతపురం అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని స్థానిక సప్తగిరి సర్కిల్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో వాల్మీకుల స్థితిగతులు వాల్మీకుల అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన రిటైర్డ్ అయ్యే అధికారి ఆనంద్‌కుమార్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ గురించి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, రప్తాడు ఇన్‌చార్జ్ సాకే పవన్‌కుమార్, జయమ్మ హాజరయ్యారు. శుక్రవారం పార్టీ క ఆర్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని మొదటి అసెంబ్లీ సమావేశాల్లోని వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలోకి చేరుస్తామని చెప్పిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి ఆంధ్రరాష్ట్ర సమస్యలపై అనేక విజ్ఞాపన పత్రాలు సమర్పిస్తుంటారు కదా వాటిలో వాల్మీకి బోయల సమస్యల మీద మీరు ఒక్కటైనా కూడా విజ్ఞాపన పత్రాన్ని ఇచ్చారా అని ప్రశ్నించారు. ఇప్పుడు వేసిన శ్యామ్యూల్ కమిటీ ఏక సభ్య కమిషన్ వాల్మీకి బోయల బతుకుల్ని కాలరాయడానికా అని జనసేన పార్టీ ద్వారా ఈ వైసీపీ ప్రభుత్వాన్ని అడుగుతున్నామన్నారు. గతంలో వైఎస్ఆర్ సుబ్రహ్మణ్య కమిషన్ పేరిట వాల్మీకి జీవితాలను మోసం చేస్తే.. ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి శామ్యూల్ కమిషన్ పేరిట వాల్మీకి బోయల బతుకుల్ని కాలరాసేలా కనిపిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, రాప్తాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే పవన్‌కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి విజయలక్ష్మి, బుక్కరాయసముద్రం మండలం అధ్యక్షులు ఎరిస్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో సినిమా షూటింగ్‌లకు మంచి అవకాశాలు

- హీరో సురేష్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న సినీ బృందం

శింగనమల, జనవరి 27 ప్రభాతవార్త

రాష్ట్రంలోనే అనంతపురం జిల్లాలో సినిమా షూటింగ్‌కు చక్కటి వసతులు ఉన్నాయని యువ హీరో సురేష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామంలో దాసరి గంగాధర్, దాసరి వెంకటరమణ కూతురు నిశ్చితార్థానికి చిత్ర పరిశ్రమ నుంచి హీరో సురేష్‌బాబు, అసిస్టెంట్ డైరెక్టర్, యాక్టర్ శేఖర్ వాల్మీకి, కొరియో గ్రాఫర్ ఎంపి చరణ్, విలన్ కంబగిరి, దినేష్, ఆర్య డైరెక్టర్, శీను, మణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. అనంతపురంజిల్లాలో చిత్ర పరిశ్రమ చిత్రాలు చిత్రీకరించేందుకు మంచి మంచి లోకేషన్స్ ఉన్నాయని, సినిమా పరిశ్రమలో కూడా యువతకు ఉపాధి దొరుకుతుందని యువత ఎక్కువగా రాయలసీమలో రాజకీయం వైపే చూస్తున్నారని, భవిష్యత్తులో అనంతపురం జిల్లాలో చిత్రాలు చిత్రీకరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దాసరి గంగాధర్, దాసరి వెంకటనారాయణ పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరింపు అవగాహనపై రూరల్ పోలీసుల బైక్ ర్యాలీ

అనంతపురం క్రైం, జనవరి 27 ప్రభాతవార్త

జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ పోలీసులు హెల్మెట్ ధరింపు అవగాహనపై సిఐ విజయ్‌భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతపురంరూరల్ పోలీసుస్టేషన్‌పరిధిలోని కళ్యాణదుర్గం రోడ్డు నరిగమ్మ గుడి వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలని తెలియజేశారు.

## సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు, ఫోటోలు, వీడియోలు వాస్తవాలో కాదో తెలుసుకోండి

అనంతపురం క్రైం, జనవరి 27 ప్రభాతవార్త

సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు, ఫోటోలు, వీడియోలకు సంబంధించి వాస్తవ /అవాస్తవాలను తెలుసుకునేందుకు అనంతపురం పోలీసు వారు ప్రారంభించిన ఫ్యాక్ట్ చెక్ నెంబర్ 9989819191కు పంపి ఫ్యాక్ట్ చెక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీని వల్ల అసత్య క థనాలు, ప్రచారాలు జరగకుండా ఉంటుంది. వాస్తవాలు తెలుసుకోకుండా పోస్టు చేయడం వల్ల సమాజంలో అలజడులు చెలరేగే అవకాశ ముందని, ఫ్యాక్ట్ చెక్ నెంబర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## మీ నాన్న కాదు..
## మీరేం అభివృద్ధి చేశారు

**మొదటి పేజీ తరువాయి...** సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా కూడా పనిచేసిన బాలయ్య అప్పటి టిడిపి ప్రభుత్వంలో సిఎం-2గా వ్యవహరించారని అప్పుడైనా చెప్పుకోతగ్గ అభివృద్ధి ఏమి చేశారన్నారు. ఒక పరిశ్రమనైనా ఈ ప్రాంతానికి తీసుకొచ్చే ప్రయత్నం చేశారా అన్నారు. మున్సిపల్‌మార్కెట్‌ను పడగొట్టారని, పట్టణానికి తాగునీటిని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తే తాము చేసినట్లు చెప్పుకున్నారన్నారు. ఈ పథకానికి చేసిన అప్పు వల్ల ప్రతినెలా మున్సిపాలిటీ ఖజానా నుండి 63 లక్షలు వడ్డీ చెల్లించడం జరుగుతోందన్నారు. కనీసం మున్సిపల్ డంప్‌యార్డును తరలించలేకపోయారన్నారు. తెలుగు సినీరంగంలో అక్కినేని నాగేశ్వరరావు గొప్పవారని అక్కినేని తొక్కినేని అంటూ బాలయ్య వ్యాఖ్యానించి దానిపై తన పొరపాటు గ్రహించి క్షమాపణ చెప్పాల్సిందిపోయి ఏదో ఫ్లోలో వచ్చిందని తీసిపారేయడం అహంకారానికి నిదర్శనమన్నారు. నీ సినిమాలు సందేశం, విజ్ఞానం ఇవ్వాల్సిందిపోయి ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించే విధంగా వుంటాయని వీరసింహారెడ్డి సినిమా సెక ండాఫ్ చూడలేక జనం జెండుబామ్‌లు తీసుకెళుతున్నారన్నారు. అదోచెత్త సినిమా, ఫ్లాప్‌షో అని కామెంట్ చేశారు. హిందూపురానికి ఎప్పుడైనా ఫంక్షన్ల కోసమే ఇక్కడికి వస్తారని ఓ పెళ్లికి హాజరయ్యేందుకు వచ్చి ఏవో నాలుగు చోట్ల పర్యటించి నోటికి వచ్చిందల్లా మాట్లాడి బాలయ్య వెళ్లిపోతుంటారని అభివర్ణించారు. జగన్‌కు జనం భయపడరని ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని బాలయ్య చెప్పడంపై మాట్లాడుతూ జగన్ అంటే జనం కుటుంబసభ్యుల్లో ఒకడిగానే భావిస్తారుగాని ఎందుకు భయపడతారన్నారు. సంక్షేమ పథకాలతో దేశంలో నెంబర్-1 సిఎంగా నిలిచారన్నారు. తనను ఎవరైనా 60 ఏళ్లు వచ్చాయని చెబితే దబిడిదిబిడే అనడం హాస్యాస్పదమన్నారు. నీ డేటాఫ్‌బర్త్ గూగుల్‌లో కొడితే 62 ఏళ్లు చూపుతుందని ముఖానికి మేకం, తలకు విగ్గు లేకుండా తిరిగితే వయసు అదే కనబడుతుందన్నారు. మూడు రాజధానుల ద్వారా మూడు ప్రాంతాలు అభివృద్ధి చేయడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మీ అల్లుడు చేపట్టిన పాదయాత్ర కోసం కుప్పం వెళ్లడంకాదు హిందూపురంలో ఏ వార్డులో తిరిగారన్నారు. ఎంఎల్‌సి వెంట కౌన్సిలర్ మారుతిరెడ్డి, నాయకులు రహమత్, సోమశేఖర్‌రెడ్డి, లతీఫ్‌సేట్, తదితరులు వున్నారు.

## ప్రజాశ్రేయస్సుకై నారా లోకేష్ పాదయాత్ర

-సర్వమత ప్రార్థనలు నిర్వహించిన ఆకుల బాబు

నార్పల రూరల్, జనవరి 27 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో తలపెట్టిన 400 రోజుల పాటు పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్‌కుమార్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, మసీదులో, చర్చిలో ఆయా మతాలకు చెందిన వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 4 వేల కిలోమీటర్లు చేపడుతున్న పాదయాత్రలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నారా లోకేష్‌కు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకున్నారు. యువగళానికి ప్రజాబలం వుందని, జగన్‌రెడ్డి కుట్రలను తిప్పికొట్టి పాదయాత్రను ప్రజలే విజయవంతం చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ వైస్‌ఎంపిపి తలారి తిప్పన్న, మాజీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్‌సాలెహా, మాజీ ఎంపిటిసి వేణు, ఆకుల కిషోర్, సీనియర్ నాయకులు మదమంచి ప్రతాప్‌చౌదరి, మండల కన్వీనర్ ఎర్రినాగప్ప, ఎటుకూరి ప్రసాద్‌నాయుడు, రంగాపురం శ్రీరాములు, సర్పంచు కుళ్లాయప్ప, గూగూడు నరసింహులు, మైనుద్దిన్, మహబూబ్‌పీరా, టోపివలి, బాలనాగి నరేష్, వడ్డే నాగేష్, బింగి విజయ్, విభూది రమేష్, ఆనంద్, గిడ్డా బాషా, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు ఆలం సంఘీభావం



కార్యక్రమంలో పాల్గొన్న ఆలం నరసానాయుడు

నార్పల రూరల్, జనవరి 27 ప్రభాతవార్త

కుప్పంలో మొదలైన యువగళం నారా లోకేష్ పాదయాత్రకు హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బికె పార్థసారధి, అనంతపురం టిడిపి ఇన్‌చార్జ్ బిటి నాయుడు, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, కందికుంట వెంకటప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, మీడియా కో ఆర్డినేటర్ బివి వెంకటరాముడు, మాజీ జెడ్‌పిఛైర్మన్ పూల నాగరాజు, జిల్లా టిడిపి నేతలు, రాష్ట్ర నాయకులు తరలివెళ్లి సంఘీభావం తెలిపారు.

## పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయండి

- సీఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు



తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

శింగనమల, జనవరి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో నివశిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ర్యాలీగా తహశీల్దారు కార్యాలయం వరకు వెళ్లి తహశృల్దారుకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిదనవాడ గ్రామంలో ఎస్సీ కుటుంబ వాసులకు ఇంటి స్థలాలు, ఇంటి పట్టాలు సర్వే నెంబర్ 68లో ఒక కుటుంబానికి 3 సెంట్ల భూమి ఇవ్వాలని గ్రామంలో దాదాపు 200 కుటుంబాలు ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పేదలందరికీ ఇళ్లు, ఇంటి స్థలాలు ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, మండల కార్యదర్శి సుంకన్న, లక్ష్మిపతి, బేల్దారి పెద్దన్న, మేకల పెద్దన్న, బేల్దారి పెద్దన్న, నాగరాజు, ఓబులరాయుడు, రామాంజినేయులు, తులసి, కుళ్లాయి, నాగముని, వరలక్ష్మి, గంగరాజు, ఆది తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ముంటిమడుగు కేశవరెడ్డి



నూతన వధువరులతో టీడీపీ నేతలు

శింగనమల, జనవరి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామం తెలుగు దేశం పార్టీ నాయకుడు దాసరి గంగాధర్ తమ్ముని కూతురు నిశ్చితార్థ వేడుకలకు శుక్రవారం టూ మెన్ కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, ఆకుల విజయ్‌కుమార్‌బాబులు హాజరయ్యారు. దాసరి వెంకటరమణ కూతురు నిశ్చితార్థ వేడుకల్లో వారితోపాటు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, ఎం.ఆదినారాయణ, బ్యాళ్ల సుదర్శన్, బెస్త నారాయణస్వామి, మహ్మద్‌గౌస్, ప్రసాద్‌నాయక్, రంగస్వామి, దండు సతీష్‌రాయల్, జంగంశెట్టి నవీన్, దండు ప్రకాష్, నార్పల నాయకులు తిప్పన్న, రంగాపురం శ్రీరాములు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ అలర్ట్..

అనంతపురం జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, జనవరి 27 ప్రభాతవార్త

ఫోన్ పే/గూగుల్ పే కంపెనీ నుంచి మాట్లాడుతున్నాం.. మీకు ఫోన్ పే లేదా గూగుల్ పేలో రివార్డు అమౌంట్ ఉంది. మీరు ఆ అమౌంట్‌ను వినియోగించుకోలేదు. మీరు వినియోగించుకోకుంటే క్యాన్సిల్ అవుతుంది. మీరు వాటిని వెంటనే వినియోగించుకోండంటూ ఎవరైనా ఫోన్ చేస్తున్నారా.. మీరు జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది. ఇటీవల సైబర్ నేరగాళ్లు, ఇలా ఫోన్ పే లేదా గూగుల్‌పే రివార్డుల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. ఇటువంటి నేరాలలో మీకు సైబర్ నేరగాళ్లు ముందుగా తాము ఫోన్ పే కంపెనీ నుంచి మాట్లాడుతున్నాం. మీ యొక్క ఫోన్ పే లోరివార్డు అమౌంట్ క్లైం చేసుకోలేదు. మీరు వినియోగించుకోకుంటే ఆ రివార్డు అమౌంట్ క్యాన్సిల్ అవుతుంది అంటూ ఫోన్ చేస్తారని జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఒక ప్రకటన ద్వారా సైబర్ నేరాల పట్ల హెచ్చరించారు. ఎవరైనా వీటి వలలో పడి మోసపోతే వెంటనే సైబర్ క్రైంలో కంప్లైంట్ లేదా 1930కు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి విజ్ఞప్తి చేశారు.

04ATP13_04ATP13.qxd 27-01-2023 PM 10:59 Page 1



# మిర్చి రైతులకు నష్టాల ఘాటు...!

## -వైరస్‌తో మిర్చికి దెబ్బ..దిక్కుతోచని స్థితిలో రైతులు -మిర్చికి అపార నష్టం




వైరస్ సోకిన మిరపకాయను చూపిస్తుతున్న రైతు సుధాకర్‌రెడ్డి , కుచ్చు తెగులు చోకిన మిరప మొక్క

**ఆత్మకూరు జనవరి 26 ప్రభాతవార్త**

వైరస్,వర్షాలు మిర్చికి అపార నష్టం చేశాయి.వంద లాది ఎకరాలలో పంట దెబ్బతిన్నది.పంటను కోల్పో యిన రైతులు కన్నీటి పర్వంతమవుతున్నారు. మిర్చిరైతులకు వైరస్ రూపంలో ఆదిలోనే నష్టాల ఘాటు నషాళానికి అంటింది.మిరప తొలికాపు చేతికి వచ్చే సమయంలో వేరు కుళ్లు తెగలు,బూడిద తెగలు, కారణంగా రైతులు దారుణంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తంచేశారు.మిరప పంట సాగుచేశాం,కుచ్చు తెగులుతో కుదేలయ్యాం,లక్షల రూపాయాల్లో నష్టపోయాం మమ్మల్ని ఆదుకోవాలని ఆత్మకూరు మండలంలో మిరప సాగు చేసిన రైతులు కోరుతున్నారు.మిరప పంటను సాగుచేసిన రైతులకు ఈ ఏడాదిగడ్డుకాలం నడుస్తోంది. పంటలో పూతరాదు,పిందే కాయదన్నట్లుగా మిరపసాగు పరిస్థితి నెలకుంది.తెగులు బారినపడి పంట నష్టపోయిన రైతులు ఎందురో ఉన్నారు.వ్యాపారుల వద్ద పెట్టుబడు లు తెచ్చి మిర్చి పంటకు పెట్టిన రైతులుఅప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.బయో మందులు వాడకం వల్ల భూసారందెబ్బతిని తెగుళ్లకు దారితీస్తుందని కొంతమంది శాస్త్రవేత్తలు చెబుతున్నారు.మిర్చిప ంటపై భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులు సీజన్ మధ్యలో మిర్చి పంటకు తెగుళ్ల సంభవించడంతో తీవ్రంగా నష్టపోయ్యామని ఆవేదనవ్యక్తం చేశారు. పి.యాలేరు గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి అనే రైతుమాట్లాడుతూ బోరు బావులపై ఆధారపడి మిరప సాగు చేశానని,పంటసాగు చేయడానికి నారు కొనుగోలుకు,పంట సాగుచేసే ముందు పొలాన్ని సాగుకు సిద్ధం చేసుకునేందుకు సేద్యం ఖర్చులు,ఎరువులు,కూలీల ఖర్చులు నిమిత్తంఎకరానికి రూ,50 వేలు ప్రకారం 5 ఎకరాలుకు దాదాపు 2.50 లక్షలు రూపాయాలు ఖర్చు చేశానన్నారు. మొక్కలు నాటిన నెల రోజుల వరకు పంట బాగానే ఉందని,ఆ తరువాత వైరస్ వ్యాప్తి చెందిందని,ఒక్కో మొక్క ఆకులుముడుచుకుపోవడం జరిగిందన్నారు.వైరస్ నివారణకు ఎన్ని మందులు వాడినఫలితం శూన్యమని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ తెగులు వ్యాపించిన తరువాతచెట్టు పెరగడం నిలిపోయిందని,పూత,పిందె,కాయ ఉండటం లేదని తెలిపారు.

ఒక్కో చెట్టుకు 3,లేదా 5 కాయలు మించి ఉండటం లేదని,ఇలా అయితే ఎకరానికి ఒక్కటి లేదా రెండు క్వింటాలు దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పుడున్న పరిస్థితిలో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.వచ్చే కొద్దిపాటి దిగుబడి కూడా కూలీ ఖర్చులకే సరిపోతుందని వాపోయ్యారు.ఈ ఏడాది పంటపై పెట్టిన పెట్టుబడి నష్టపోవాల్సి వస్తోందని,ఎకరానికి దాదాపు రూ,లక్ష చొప్పన నష్టాలకు గురవుతున్నామని సుధాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వం తక్షణమే వైరస్‌తో దెబ్బతిన్న మిరప పంటపరిస్థితిని పరిశీలించేలా ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని,ఏ రైతు ఎంతమేర నష్టపోయారో గుర్తించాలని,నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే రైతులు కోలుకునేపరిస్థితి లేదన్నారు.

# మాయగాళ్లు వస్తున్నారు జాగ్రత్త

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల, జనవరి 27 ప్రభాతవార్త**

పేద ప్రజలను నమి ్మంచి మోసం చేయడానికి మాయగాళ్లు వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం గడపగడపకు మన ప్రభుత ్వం కార్యక్రమం మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకరు పాదయాత్ర అంటున్నారు. మరొకరు వాహన యాత్ర అంటున్నారు. వీరికి ఇప్పుడేదో జనం మీద ప్రేమ ఉన్నట్లు వచ్చేస్తున్నారు. మరి ఇన్నాళ్లూ ఈప్రేమలు ఏమయ్యాయని ఆమె ప్రశ్నించారు. 14 ఏళ్లు సీఎంగా పని చేశానని చెప్పుకుంటున్న పెద్దమనిషి పేద ప్రజల సంక్షేమానికి ఏం చేశారో చెప్పాలన్నారు. ఎంతి రైతులు ఆకలి చావులు చూడలేదన్నారు.. ఎంత మందికి ఆర్థిక భరోసా ఇచ్చారని ప్రశ్నించారు. మహిళలకు ఇంత విరివిగా బ్యాంకు రుణాలు ఇచ్చారా.. ఇవన్నీ మీ అందరికీ తెలిసిన విషయాలే కదాని అడిగారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలో నాలుగేళ్ల ఇంజినీరింగ్ చదవాలంటే 5 లక్షల వరకు వసూలు చేసేవారు. దాంతో వారి తల్లిదండ్రులు అప్పులు పాలు అయ్యే వారన్నారు. చాలా మంది బ్యాంకుల్లోరుణాలు తీసుకుని పిల్లలను చదించుకున్నారన్నారు. విద్యార్థులు ఇప్పుడు హాయిగా చదువుకుంటున్నారన్నారు. ఈ సారి మళ్లీ ఆ మాయగాళ్లు వచ్చారంటే మన పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో ఆలోచించమని ఆమె హెచ్చరించారు. జగనన్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన భారతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి అందిన సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా 85వేలు, వైఎస్ఆర్ పంటల భీమా ద్వారా 3,313, వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా 45,000, వైఎస్ఆర్ పింఛన్ కానుక ద్వారా 82వేలు, వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా ద్వారా 4,725, ఇంటి స్థలం 2 లక్షలు, ఇల్లు 2,50,000, మొత్తం చేకూరిన లబ్ధి 6,65,548 రూపాయలు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి అమలుచేసిన సంక్షేమ పథకాలను అమలు చూసి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర ్యంలో 10 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్ ్టి కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధయక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పట్నం నగేష్, తరిమెల భాస్కర్‌రెడ్డి, ఎన్‌వి.నారాయణ, ఎంపిపి యోగేశ్వరి, సర్పంచు వెంకటనారాయణ, ఎంపిటిసి ఉమా, ఎంపిడిఓ నిర్మలాకుమారి,పంచాయితీ కార్యదర్శి ఓబిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, వెలుగు ఏపిఎం నారాయణస్వామి, ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

# నారాలోకేష్ పాదయాత్రతో ప్రభుత్వ పతనం ప్రారంభమైంది

## - యువగళం పాదయాత్రలో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు



నారా లోకేష్‌తో కలిసి పాదయాత్ర చేస్తున్న పరిటాల శ్రీరామ్

**అనంతపురం, జనవరి 27 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రతో ప్రభుత్వ పతనం ప్రారంభమైందని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతనిధి పరిటాల శ్రీరామ్ అన్నారు. కుప్పం నుంచి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. లోకేష్ పాదయాత్ర చేస్తానని ప్రకటించారో అప్పుడే వైసీపీ ఓటమి నిర్ణయమైందని శ్రీరామ్ అన్నారు. ఇక తెలుగు దేశం పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. లోకేష్ పాదయాత్రకు ఎప్పుడైనా అడ్డంకులు స ృష్టిస్తే ప్రజలే తిరగబడుతారని పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు. వైసిపి పరిపాలనలో ప్రత్యేకించి యువత తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని శ్రీరామ్ అన్నారు. ఉద్యోగాలు లేక చాలా మంది వలసలు పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. పాదయాత్రలో యువత సమస్యలు తెలుసుకుంటూ రానున్న రోజుల్లో వారికి ఏం చేయాలన్నది లోకేష్ నిర్ణయిస్తారని శ్రీరామ్ అన్నారు. మరోవైపు పాదయాత్రలో పాల్గొన్న నందమూరి తారక రత్న అస్వస్థతకు గురి కావడంపై శ్రీరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో తారకరత్న కూడా పాదయాత్రలో పాల్గొంటారని శ్రీరామ్ అన్నారు.



నారాలోకేష్ పాదయాత్రలో పాల్గొన్న అనంతపురం టిడిపి నేతలు

# గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే భూమి కోల్పోతున్న రైతులకు న్యాయం చేయండి

## - కలెక్టర్ బసంత్‌కుమార్‌కు వినతిపత్రం అందచేసిన ఎమ్మెల్యే మాలగుండ్ల



కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే

**గోరంట్ల, జనవరి 27 ప్రభాతవార్త**

మండలంలోని జీనవాండ్లపల్లి, కాంగారెడ్డిపల్లి, పులేరు, బయన్నకంటపల్లి మల్లెల, రెడ్డిచెరువుకట్ట, చలమయ్యగారిపల్లి రైతుల భూముల్లో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నిర్మిస్తున్న నేపథ్యంలో భూమి కోల్పోతున్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని శుక్రవారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ బసంత్‌కమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నష్టపరిహారం పెంచేవిధంగా చూస్తామని వారికి న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, శ్రీనివాసులు, మురళిరెడ్డి, డాక్టర్ రవితేజ, చంద్రరెడ్డి, బి.వెంకటరమణ, ముద్దుకృష్ణ, వెంకటశివ, శ్రీనివాసులు, మల్లెల ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# చిలమత్తూరు పోలీసుస్టేషన్‌ను ఆకస్మికతనిఖీ చేసిన జిల్లా ఎస్‌పి



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్

**చిలమత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త**

చిలమత్తూరు పోలీసుస్టేషన్‌ను శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్ ఆకస్మికతనిఖీ చేశారు. పోలీసుస్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను పరిశీలించారు. పోలీసుస్టేషన్ పరిసరాలను, స్టేషన్‌లో సీజ్ చేయబడిన వాహనాలు, లాకప్‌గదులు, కంప్యూటర్ గదిని తనిఖీ చేశారు. పాతనేరస్తులపై మరియు రౌడీషీటర్లపై నిఘా వుంచాలని, సమస్యాత్మక, ఫ్యాక్షన్ గ్రామాలను నిరంతరం పర్యవేక్షిస్తూ సంబంధిత గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్ పరిధిలో జరిగే చోరీలను అరికట్టాలని, చోరీలు జరగడానికి అవకాశం వున్న ప్రాంతాల్లో నిఘా వుంచి చోరీలు, అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. బీట్స్ బాగా పెంచి స్టేషన్ పరిధిలో జరిగే రెగ్యులర్ క్రైమ్‌పై ప్రత్యేక దృష్టి సారించి వాటి పూర్తిస్థాయి నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. నాటుసారా తయారీ మరియు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యక్తుల గురించి పోలీసులకు తెలియచేసిన వారికి తగిన నజరానా ఇచ్చి వారి యొక్క వ్యక్తిగత విషయాలను గోప్యంగా వుంచబడుతాయని మీడియా ద్వారా ప్రజలకు తెలియచేశారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవరిస్తూ వారి యొక్క చట్టపరమైన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని తెలియచేశారు. పోలీసు సిబ్బంది యొక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తామని అలాగే ఎవరైనా బాధ్యత రహితంగా వ్యవరిస్తున్నట్లు అయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని సిబ్బందికి ఎస్‌పి తెలియచేశారు. ఎస్‌పి వెంట ఎస్‌ఐ శ్రీనివాసులు, ఇతర పోలీసు సిబ్బంది వున్నారు.

# కుప్పంలో మొదలైన మొదటి రోజు యువగళం



పాదయాత్ర సభలో పాల్గొన్న టిడిపి నేతలు

**అనంతపురం, జనవరి 27 ప్రభాతవార్త బ్యూరో**

నారా లోకేష్ పాదయాత్ర సంగిభావం తెలుపుతూ సభ వేదికపై ఆశీనులైన హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బికె.పార్థసారధి, అనంతపురం టిడిపి ఇన్‌చార్జ్ బిటి నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు జితేంద్రగౌడ్, కందికుంట వెంకట ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, మీడియా కోఆర్డినేటర్ బివి వెంకటరాముడు, మాజీ జడ్పి ఛైర్మన్ పూల నాగరాజు, జిల్లా టిడిపి నేతలు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# నారాలోకేష్ పాదయాత్రలో సంగాసుధాకర్



నారా లోకేష్‌బాబు పాదయాత్రలో అగ్రనేతలతో కలసి పాల్గొన్న సంగా సుధాకర్ దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్రలో పుట్టపర్తి నియోజ కవర్గం టిడిపి నేత పాముదుర్తి సంగా సుధాకర్ తన అనుచరులతో కలసి పాల్గొన్నారు. మొదటిరోజైన శుక్రవారం కుప్పంలో టిడిపి రాష్ట్ర అగ్రనేతల సరసన నారాలోకేష్ వెంట నడిచారు. శ్రీవెంకటేశ్వర స్వామి ఆశీస్సు లతో నారాలోకేష్ బాబు పాదయాత్ర విజయవంతమై రాష్ట్రంలో ప్రజా దరణపొంది తిరిగి టిడిపి అఖండమెజారిటీతో అధికారంలోకిరానున్నదని ఆయన అన్నా రు. నారాలోకేష్‌పాదయాత్రకు ఆశేషమైనటువంటి ప్రజాదరణ లభిస్తుందని, రాబోయే రోజులలో వైసిపికి గడ్డు పరిస్థితులు దాపురించను న్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. ఈ పాదయాత్రలో తనవంతు కర్తవ్యాన్ని పోషిస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలుకృషిచేస్తానని ఆయన తెలియజేశారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చంనాయుడుతో పాటు పలువురు అగ్రనేతలు పాల్గొనగా వారితో కలసిన సందర్భంలో పార్టీ అభ్యున్నతికోసం పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన తెలియజేశారు.

# చిరుధాన్యాల సాగు పట్ల రైతులను ప్రోత్సహించండి

## -రబీ క్రాప్‌బుకింగ్ పకడ్బందీగా నిర్వహించాలి -జిల్లాకలెక్టర్ బసంత్‌కుమార్




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ,హాజరైన సంబంధిత శాఖల అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:**

చిరుధాన్యాల సాగు పట్ల రైతులను ప్రోత్సహించాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ లబ్ధి చేకూరేవిధంగా రైతులలో అవగాహన కల్పించాల్సిందిగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్‌తో పాటు జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, వ్యవసాయ అనుబంధన రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించినందు రైతులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించాలని, వాటి సాగును ప్రోత్సహించే విధంగా రైతులుకు సూచనలు, సలహాలు, క్షేత్రస్థాయిలో అందించాలన్నారు. ఒక సెంటు భూమి కూడా తప్పిపోకుండా పంట నమోదు ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తీ చేయాలన్నారు. పంట నమోదుచేసుకున్న రైతులకు ఈ కెవైసి రసీదులను తప్పక అందించాల న్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎరువుల లభ్యత, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి దిశానిర్దేశం చేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ, ఈ క్రాప్ బుకింగ్ తరువాత ప్రొక్యూర్మెంట్, ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, ఇందులో క్షేత్ర స్థాయిలో రైతులు ఏ పంట సాగు చేశారు? ఎన్ని ఎకరా ల్లో వేశారు? తదితర అన్ని రకాల వివరాలను పకడ్బం దీగా నమోదు చేయాలన్నారు. జిల్లాలో వ్యవసాయ ప్రణాళికలను పక్కాగా అమలు చేయాలని, ప్రస్తుతం రబీలో విత్తనాల సరఫరా, ఎరువులు, పంటల బీమా నమోదు తదితర అంశాలపై చర్చించారు. కదిరి, మడకశిర ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సోమందేపల్లి మండలంలో నక్కల గుంట, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వాఆర 150 మంది రైతులకు సాగునీరు అందించాలని, ఇరిగేషన్ అధికిఆరులను ఆదేశించారు. మడకశిర నందు రైతుబజార్ నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టాలని, వైఎస్ఆర్ పశుభీమా పథకంపై పాడిరైతులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో చివరగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల కోసం సలహా మండలి సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారుల అసోసియేషన్ డైరీ మరియు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి రామాంజినేయులు, డిపిఎం లక్ష్మణ్‌నాయక్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, సిరికల్చర్ జెడి పద్మావతి, జిల్లా అగ్రికల్చర్ ట్రేడ్ మరియు మార్కెటింగ్ అధికారి నరసింహమూర్తి, కదిరి వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త సంపత్ కుమార్, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎపి సీడ్స్ డిఎం ధనలక్ష్మి, మార్క్ ఫెడ్ డిఎం గీతమ్మ, ప్రోగ్రెసివ్ ఫార్మర్స్ కేశవ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుధీర్ రెడ్డి, డిఆర్‌సి ప్రతినిధులు విద్యావతి, సనావుల్లా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో వైభవంగా మొదలైన రథసప్తమి వేడుకలు

## - నేడు ఛాయా ఉషా సమేత శ్రీ సూర్యనారాయణస్వామి కళ్యాణ మహోత్సవం



శ్రీ సూర్యనారాయణస్వామి మూలవిరాట్,



శ్రీ రామలింగేశ్వరస్వామి మూలవిరాట్ దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

చోళరాజుల కాలం 13వ శతాబ్దంలో నిర్మితమైన, రాష్ట్రంలోనే 2వదిగా, దక్షిణ భారతదేశంలో 3వదిగా ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం శ్రీ శుభకృత్‌నామ సంవత్సర మాఘ శుద్ధ రథసప్తమి పర్వదిన వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాలయాన్ని దేవాదాయశాఖ తమ పరిధిలోకి తీసుకున్న తరువాత ఈ ఏడాది ఉత్సవాలను గ్రామ ప్రజలతో కలిసి అంత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. రెండు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కలశస్థాపన, మహాగణ పతి, నవగ్రహ, మృత్యుంజయ మూలమంత్ర హోమా లు జరిగాయి. నేడు రథసప్తమి శనివారం ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు షోడశోపచార పూజ, ఈశ్వరునికి పంచామృతాభిషేకం, అష్టోత్తర శత క్షీర కుంభాభిషేకం, సూర్యునికి మహాసౌరపూర్వక అరుణ రుద్రాభిషేకం, మహామంగళ హారతి, శ్రీ ఛాయాఉష సమేత సూర్యనారాయణ స్వామివార్ల కళ్యాణ మహోత్స వం జరుగునుంది. అనంతరం మహాగణపతి, నవగ్రహ, మృత్యుంజయ, అయుష్య, రుద్రస్వాహాకార, మహాసౌర పూర్వక, అరుణ, దుర్గా హోమాలు జరుగనున్నాయి.

**ఆలయ విశిష్టత :** ప్రపంచంలోనే దక్షిణాభిముఖముగా ఉన్న ఏకైక సూర్యదేవాలయముగా చరిత్రకారులు చెబుతున్న ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదని చెబుతారు. శాస్త్ర ప్రమాణముగా దక్షిణ దిక్కు అధిపతి అయిన తన కుమారుడు యమదేవుడు కావున ఈ దేవాలయంలో పూజా, యజ్ఞ సూర్యనమస్కారములు చేసినా లేదా చేయించినా అపమృత్యుభయము తొలగిపోయి సర్వరోగములు నయమవడం జరుగుతుందని చెబుతారు. శ్రీ సూర్య భగవానుడు దక్షిణ దిక్పాలకుడైన తన కుమారుడు యమధర్మరాజును చూచుచున్నందున శ్రీ సూర్యనారాయణుని ఆరాధన చేసినట్లైతే స్వామి కృప వలన ఆరోగ్యము, ఐశ్వర్యము విజయము లభిస్తాయని ప్రతీతి. అంతే కాకుండా ఇక్కడి దేవాలయంలో సూర్య నారాయణస్వామికి తన ముఖ్య శిష్యుడైన రామావధూత హనుమంతుడు సాష్టాంగ నమస్కారం చేస్తూ కనిపిస్తుండటం మరో విశేషంగా చెప్పాలి. ప్రపంచ దేశాలకు కలియుగ దైవంగా కొలవబడిన శ్రీ సత్యసాయి బాబా ఉరవకొండలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్న సమయంలో ఈ దేవాలయానికి ప్రతినిత్యం వచ్చి తన స్వహస్తాలతో అభిషేకాలు, అర్చనలు చేసే వారని చెబుతారు.

**రథసప్తమి ప్రాముఖ్యత :** రథసప్తమి అంటే సూర్యున్ని ఆరాధించే పండుగ. సూర్యనారాయణుడు తన రథమును ఉత్తర దిక్కుగా పయనించే రోజుకు గుర్తుగా మహాభారత కాలము నుండి రథసప్తమి పండుగను జరుపుకుంటున్నట్లు చారిత్రక ఆధారములు వున్నాయని ప్రతీతి. రథసప్తమి రోజు ముఖ్యంగా చేసే విధులలో మాఘస్నానం, సూర్యనమస్కారములు, అరుణ పారాయణం, హోమము, ధానము, ధర్మము చేయుట వలన 7 జన్మములలో చేసిన పాపములు తొలగుతాయని శాస్త్ర గంధ్రాలైన మదనరత్నము, ధర్మసింధు, నిర్ణయామృతము వంటి మహా గ్రంధములలో చెప్పబడిందని చెబుతారు. రథసప్తమి తిదిరోజున అరుణ మహాసౌర హోమము, సూర్యనరమస్కారము చేయించినా, ఎర్రని వస్త్రములు, గోధుమలు గురువుకుగాని, బ్రాహ్మణునికిగాని దానమిచ్చిన సూర్యుని పరిపూర్ణ అనుగ్రహము పొంది ఆయురారోగ్యములు పొంది సంతానాభివృభివృద్ధి, రాజయోగము కలిగి సర్వత్ర విజయము పొందురని శ్రీ కృష్ణుడు ధర్మరాజుకు ఉపదేశించినట్టుగా భవిష్యోత్తర పురాణము నందు చెప్పబడింది.

వైసిపి నేత ఎల్.ఎం.మోహన్‌రెడ్డి కుమారుడు గోవర్ధన్‌రెడ్డి,యజ్ఞశ్రీ వివాహరిసెప్షన్ కార్యక్రమం శుక్రవారం రాత్రి అనంతపురంలోని బళ్లారి రోడ్డులోనొ ఎంవైఆర్ ఫంక్షన్‌హాల్‌లో కన్నుల పండవగా జరిగింది. వివిధ రాజకీయపార్టీల నేతలు,అధికారులు,బంధుమిత్రులు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు.వైసిపి సీనియర్‌నేత ఎంఎల్ఏ అనంత వెంకటరామిరెడ్డి,ఎంఎల్‌సి ఇక్బాల్,ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టుగోవిందరెడ్డి,ఎంఎల్ఏ కాపురామచంద్రారెడ్డి,ఎంపి గోరంట్ల మాధవ్,జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ,ఎక్స్ ఎంఎల్ఏ గురునాథరెడ్డి,మేయర్ వసీం,డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి,వాసంతి సాహిత్య, మాజీ మేయర్ రాగే పరశురాం,మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ ఫయాజ్,వైస్‌ఛైర్మన్ ఓబిరెడ్డి,వైసిపి నేతలు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి,పామిడి వీరాంజనేయులు, చవ్వారాజశేఖర్‌రెడ్డి, వై.మధుసూధన్‌రెడ్డి, జయరాంరెడ్డి, లింగాల శివశంకర్‌రెడ్డి,టిడిపి నాయకుడు మారుతీ చౌదరి,ఎంఎల్‌సి అభ్యర్థి నాగరాజు తదితరులు హాజరయ్యారు.




